



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
డిసెంబర్ 24, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




# విచారణకు రండి..

## ఉదయం 11 గంటలకు రావాలని అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసు

నేటి నుంచి రోజువారీ విచారణ?..
బడ్జెట్ పెరిగితే టికెట్ రేట్లు పెంచాలి

సీఎంను కలిసే అంశంపై దిల్ రాజు..
వచ్చాక నిర్ణయం: నిర్మాత నాగవంశీ

ధరల పెంపు మధ్యతరగతికి భారం..
ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

ఏపీ ప్రభుత్వమూ ఇలాగే చెయ్యాలి..
ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ ప్రకటన

శ్రీతేజ్‌కు 'పుష్ప' నిర్మాతల పరామర్శ

కోమటిరెడ్డితో కలిసి ఆస్పత్రికి వెళ్లి
అతడి తండ్రికి రూ.50 లక్షల చెక్



హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, డిసెంబరు 23 : మధ్యంతర బెయిల్‌పై ఉన్న నటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై మరింత లోతైన దర్యాప్తు చేసేందుకు మంగళవారం ఉదయం 11 గంటలకు హాజరు కావాల్సిందిగా ఆ నోటీసులో పేర్కొన్నారు. తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు 18 మంది మీద కేసులు

(మిగతా 2వ పేజీలో)

# రైతు ఖాతాల్లోకి రూ. 530 కోట్ల సన్నాల బోనస్

### కొద్ది రోజుల్లో మరో రూ. 370 కోట్లు

### ఇప్పటివరకు రూ.903 కోట్ల విలువైన 18 ఎల్ఎంటీ సన్నాల కొనుగోలు

### అత్యధికంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సేకరణ.. అత్యల్పంగా ఆదిలాబాద్‌లో..

హైదరాబాద్: ఖరీఫ్ సీజన్‌లో సన్నాలు పండించిన రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటన సత్ఫలితాన్నే ఇస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సన్నధాన్యం పంట గణనీయంగా పెరిగింది. రైతులు తమ తిండి అవసరాల కోసం మిగిల్చుకున్న సన్న ధాన్యం పోను... కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 18.07 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) సన్నాలను విక్రయించారు. సన్నాలు విక్రయించిన రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం ఇప్పటివరకు రూ.530 కోట్లను బోనస్ రూపంలో జమచేసింది. మరో రూ.373 కోట్లను కొద్దిరోజుల్లోనే జమ చేయాలని ఆర్థిక శాఖను ఆదేశించింది. ఇప్పటివరకు 3,24,338 మంది రైతులు సన్నాలను విక్రయించినట్లు పౌరసరఫరా శాఖ వర్గాలు తెలిపాయి. ఈ రైతులకు క్వింటాలుకు మద్దతు ధర రూ.2,320తోపాటు రూ.500 బోనస్ కలిపి 2,820 ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ రబీ (యాసంగి)లో సన్నాల సాగు పెంచేందుకు రైతులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. వచ్చే సంక్రాంతి వరకు ఖరీఫ్ సీజన్ కొనుగోళ్లు ఉంటాయని భావిస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు మరో 2 ఎల్ఎంటీల సన్న ధాన్యం వచ్చే అవకాశం ఉంది. 46 ఎల్ఎంటీల సేకరణ: రాష్ట్రంలో హైదరాబాద్

(మిగతా 2వ పేజీలో)



## 30న కేబినెట్ భేటీ.. రేషన్‌కార్డులపై చర్చ

హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ ఈనెల 30వ తేదీన భేటీ కానుంది. మంత్రి వర్గ సమావేశం సందర్భంగా తెలంగాణలో రైతులకు రైతు భరోసా, రేషన్ కార్డుల విధి విధానాలపై చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వివరాల ప్రకారం.. 'ఈనెల 30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరుగనుంది. ఈ సందర్భంగా రైతు భరోసా, రేషన్‌కార్డుల విధివిధానాలపై కేబినెట్ చర్చించే అవకాశం ఉంది. ఇదే సమయంలో భూమిలేని పేదలకు నగదు బదిలీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం కూడా ఉన్నట్టు తెలుస్తోంది.



## పెట్టుబడులకు రాష్ట్రం అనుకూలం

మలేషియా
వ్యాపారవేత్తలతో మంత్రి శ్రీధర్‌బాబు



## 10 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకున్నాం

రోజ్‌గార్ మేళాలో
కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత

# జర్నలిస్టుపై దాడి కేసు.. మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

ఆయన హృద్రోగి, వైద్యుల పర్యవేక్షణ అవసరం

హైకోర్టుకు మోహన్‌బాబు లాయర్ల విన్నపం

విలేకరిని కొట్టారు, గొంతు పట్టి పిసికారు

హత్యాయత్నమే: జర్నలిస్టు తరఫు వాదనలు

పోలీసుల ముందు హాజరుకు నేడే గడువు

సుప్రీంలో అదృష్టం పరీక్షించుకొనే అవకాశం



### విష్ణుతో నాకు ప్రాణహాని



2లో

నేను లేనప్పుడు మా అమ్మను మాయ చేశారు

సంతకం తీసుకొని.. పోలీసులకు తప్పుడు లేఖ

రాచకొండ పోలీసులకు మంచు మనోజ్ ఫిర్యాదు

పహాడీషరీఫ్ స్టేషన్‌లో ఏడు పేజీల లేఖ అందజేత

హైదరాబాద్, డిసెంబరు 23 : జర్నలిస్టుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ సినీ నటుడు మోహన్‌బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. మోహన్‌బాబు ఆయన కుమారుడు మంచు మనోజ్ మధ్య ఘర్షణల నేపథ్యంలో జల్‌పల్లిలో ఉన్న మోహన్‌బాబు ఇంటికి వార్తల కవరేజీ కోసం వెళ్లిన తనపై మోహన్‌బాబు దాడి చేశారని పేర్కొంటూ జర్నలిస్టు రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పహడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మోహన్‌బాబు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. మోహన్‌బాబు తరఫున న్యాయవాది వాదిస్తూ, 78 ఏళ్ల వయస్సులో మోహన్‌బాబు గుండె సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్నారని,

(మిగతా 2వ పేజీలో)



## గత ఏడాదిన్నరలో.. 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం

వీరిలో అత్యధిక మంది మహిళలే

ఇదో రికార్డు: ప్రధాని మోదీ

ఢిల్లీ రోజ్‌గార్ మేళాలో
71 వేల మందికి నియామక పత్రాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 23: కేంద్రంలోని ఎన్‌డీయే ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంలో 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇదో రికార్డు అని.. ఇంతవరకు ఏ సర్కారూ ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాల్లేవని చెప్పారు. సోమవారమిక్కడ 'రోజ్‌గార్ మేళా'కు ఆయన వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 71 వేల మందికిపైగా నియామక పత్రాలు అందజేశారు. తన

(మిగతా 2వ పేజీలో)

# మేడిగడ్డ బ్యారేజీ కేసు కొట్టేయండి

భూపాలపల్లి జిల్లా కోర్టుకు అధికార పరిధి లేదు

హైకోర్టులో కేసీఆర్, హరీశ్‌రావు క్వాష్ పిటిషన్

హైదరాబాద్, డిసెంబరు 23 : మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై భూపాలపల్లి జిల్లా కోర్టులో ఉన్న కేసును కొట్టేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో సోమవారం క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంగుబాటు అంశంపై వివరణ ఇవ్వాలని కేసీఆర్, హరీశ్‌రావు, అప్పటి నీటి పారుదల శాఖ కార్యదర్శి రజత్ కుమార్, అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు హరిరామ్, శ్రీధర్, మేఘా నిర్మాణ సంస్థ అధినేత మేఘా కృష్ణారెడ్డి, ఎల్ అండ్ టీ సంస్థలకు భూపాలపల్లి జిల్లా కోర్టు నోటీసులు జారీ చేసింది. మేడిగడ్డ కుంగుబాటుకు

(మిగతా 2వ పేజీలో)



# రేచర్ల పద్మ వంశీయ రాజైన సింగభూపాలుడు పరిపాలించిన కాలంలో సుమారు 700 సం. పురాతన రాచకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం

## రాచప్ప సమితి సభ్యుల స్వయం సేవతో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం పునర్నిర్మాణం.!

## ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు,





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : చారిత్రక రాచకొండ లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సుమారు 700 సంవత్సరాల క్రితం రేచర్ల పద్మ వంశీయ రాజైన మూడవ సింగభూపాలుడు పరిపాలించిన క్రమంలో ఈ గుడి నిర్మితమైందని, ఈ ఆలయాన్ని భూపతి గుడిగా.! పిలుస్తారు, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని పునర్ నిర్మాణం చేపట్టాలని, రాచప్ప సమితి సభ్యులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, సురపల్లి వెంకటేష్, నిమ్మల నగేష్, కే శెట్టి దశరథ, అంజిరెడ్డి, రాసాల వెంకటేష్ సాగర్, 6 సంవత్సరాలుగా ఆలయాన్ని శుభ్రం చేస్తూ చెట్లు ,చెదలను తీసివేస్తూ.! దానికి సున్నం ,రంగులు వేస్తూ ఎంతో ఖర్చు చేసి స్వయంసేవతో అందమైన ఆలయంగా పునర్నిర్మాణం చేపట్టారు, దాతల సహకారంతో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తారు, ఇటు భాగ్యనగరానికి రంగారెడ్డి జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా, నల్లగొండ జిల్లా అతి చేరువలో, ఉన్న రాచకొండ ప్రాంతాన్ని శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు కళ్యాణానికి స్వామివారి దర్శనానికి రాష్ట్ర నలుమూలల నుంచి ఇక్కడికి భక్తులు వస్తారు, వచ్చే భక్తులకు త్రాగునీరు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు,ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృతంగా ఏర్పాట్లు సదుపాయాలు కల్పిస్తున్నారు రాచప్ప సమితి సభ్యులు

# సమ సమాజ “మార్గ” నిర్దేశకులు, మాజీ ప్రధాని, భారతరత్న, దివంగత పి.వి నరసింహారావు: డా.తనుగుల జితేందర్‌రావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబరు 23....... ఘన చరిత్రలో తానో భాగమై తనకోసం చరిత్రనే మలుచుకున్న ప్రజ్ఞాశీలి, అనుక్షణం వెలుగులుపంచే ధ్రువతారగా వెలుగుతూ ఉమ్మడి రాష్ట్రాల ప్రజల మనసుల్లోనే కాకుండా యావత్ భారతదేశ ప్రజలు చిరకాలం గుర్తుంచుకునే మహానేత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత పీ.వీ నరసింహారావు అని టీవైజె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తణుగుల జితేందర్ రావు అన్నారు. సోమవారం పీ. వీ నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని పీ. వీ ఘాట్ లో ఆయనకు ఘన నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ మాజీ ప్రధాని, భారతరత్న, కీ, శే పి.వి నరసింహారావు సరళీకృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించి, ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణలతో దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడని స్మరించుకున్నారు. అప్పట్లో దేశం ఆర్థిక సంక్షోభం దిశగా వెళుతున్న పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి పీ. వీ నరసింహారావు చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ముద్దు బిడ్డగా కీర్తి గడించిన పీ. వీ చరిత్రలో తన కోసం ఓ ప్రత్యేకతను ఏర్పరచుకున్న ఎంతో గొప్పవారు అని అన్నారు. భారతదేశ ప్రజల కోసం పీ. వీ కన్న కలలు నిజం కావాలని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అలానే పాల్గోన్న వారు టీఎస్ డ్రగ్ డైరెక్టర్ అమృత్ రావు.టి వై జే ఫ్ వైస్ ప్రెసిడెంట్ జీవన్, టి వై జే ఎఫ్ జిల్లా మండలాలా జర్ననిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు.



# ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ జర్పుల రాధకృష్ణ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

ఆమనగల్ డిసెంబర్ 23 వార్త మిర్రర్ : కల్వకుర్తి నియోజకవర్గం కర్కల్ పహాడ్ గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్,డాక్టర్ భావన, ప్రారంభించి స్వయంగా 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, పిఏ సిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా మాజీ సర్పంచ్ వెంకోబ, ఎంపీటీసీ లచ్చిరామ్ నాయక్ మాట్లాడుతూ మా గ్రామం మరియు చుట్టుపక్కల ఉన్న తాండల నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిభిరం చాలా ఉపయోగం అలాగే మా కడ్తాల్ మండలంలో ప్రభుత్వ దవాఖాన లేక ప్రజలు,పేదవారు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ ట్రస్ట్ ల ద్వారా ఉచిత వైద్య శిబిరం గ్రామస్థులు అదృష్టంగా భవిస్తూ ఉప్పల వెంకటేష్ ఉచితంగా మందులు ఇవ్వడం గొప్ప అని కొనియాడారు అదేవిధంగా గ్రామస్థులు,మహిళలు, యువకులు, ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు



తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదయ్య,మహేష్,మైలారం రాజు, అర్జున్, బుచ్చిబాబు, వగ్గు మహేష్,సూరిగిమల్ల శేఖర్, శ్రీశైలం,ఈరయ్య,శ్రీను,వెంకటయ్య,వడ్డే విరయ్య, నరేందర్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విచారణకు రండి..

నమోదు చేశారు. అల్లు అర్జున్‌ను 11వ నిందితుడిగా చేర్చారు. అయన్ను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం రిమాండు విధించింది. అల్లు అర్జున్ దీనిపై హైకోర్టును ఆశ్రయించగా రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనంతరం.. ఈ దుర్ఘటనకు ప్రధాన కారణం అల్లు అర్జునేనని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో.. అదే రోజు సాయంత్రం అల్లు అర్జున్ పత్రికా సమావేశం నిర్వహించి, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చెప్పిన విషయం విదితమే. అసలు రేవతి మరణం గురించి తనకు మర్నాటిదాకా తెలియదని.. ఆరోజు రాత్రి థియేటర్‌లో పోలీసులు తనవద్దకు రాలేదని బన్నీ చెప్పగా.. థియేటర్ నుంచి ఆరోజు రాత్రి ఆయన్ను తాము దగ్గరుండి బయటకు తీసుకువస్తున్న దృశ్యాలను పోలీసులు మీడియాకు విడుదల చేశారు. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో.. అల్లు అర్జున్‌ను పోలీసులు విచారణకు పిలవడం గమనార్హం. జరిగిన దుర్ఘటన గురించి మర్నాడు ఉదయం వరకూ తనకు తెలియదని అల్లు అర్జున్ చెప్పిన నేపథ్యంలో.. ఆయన్ను ఎంతసేపు విచారిస్తారు? ఏయేప్రశ్నలు అడిగే అవకాశం ఉందనే అంశం ఆసక్తికరంగా మారింది. కాగా.. ఈ కేసు విషయమై పోలీసులు అల్లు అర్జున్‌ను మంగళవారం ఒక్కరోజే కాక.. రోజూ విచారణకు పిలిచే అవకాశం ఉందని విశ్వసనీయవర్గాల సమాచారం. సంధ్య థియేటర్ దుర్ఘటన నేపథ్యంలో బెనిఫిట్ షోలకు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో దీనిపై ఫిలిం చాంబర్ సోమవారం కీలక సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు హాజరై చర్చించారు. ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వబోమని.. టికెట్ రేట్లు పెంచబోమని అంటే ఎలా అని నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. “సినిమాకు అనుకున్న బడ్జెట్‌కు మించి ఖర్చు అయినప్పుడు మాత్రమే టికెట్ రేట్లు పెంచాలని అడుగుతాం తప్ప.. ప్రతి సినిమాకూ అడగం” అని నిర్మాత నాగవంశీ అన్నారు. దీనిపై సీఎంను కలిసే ఆలోచన ఏమైనా ఉందా అని విలేకరులు ప్రశ్నించగా.. ఫిలిం డెవల్‌పమెంట్ కార్పొరేషన్ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ఆయన ఇక్కడికి వచ్చాక ముందు ఆయనతో సమావేశమై తదుపరి కార్యాచరణ నిర్ణయిస్తామని నాగవంశీవెల్లడించారు. సినిమా ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోదని ఆయన పేర్కొన్నారు. కాగా.. టికెట్ రేట్ల పెంపుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ చైర్మన్ విజేందర్ రెడ్డి ప్రకటించారు. “సినిమా టికెట్ ధరలను పెంచడం వల్ల ప్రేక్షకులు కన్‌ఫ్యూజ్ అవుతున్నారు. పెరిగిన టికెట్ రేట్లతో మధ్య తరగతి ప్రేక్షకులు, విద్యార్థులు సినిమాలకు రాలేకపోతున్నారు. ఇది కలెక్షన్లపైనా ప్రభావం చూపుతోంది. టిక్కెట్ ధరలపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం” అని ఆయన చెప్పారు. “తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లే ఏపీ ప్రభుత్వమూ బెనిఫిట్ షోస్, టికెట్ ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటే బాగుంటుంది” అని ఆంధ్రప్రదేశ్ ఎగ్జిబిటర్స్ సెక్టార్ చైర్మన్ ఎస్.రామ్ ప్రసాద్ అన్నారు. “తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచి పరిణామం. సినిమాను ఎక్కువ థియేటర్స్‌లో విడుదల చేయడం ఎలా అనే దానిపై నిర్మాతలు దృష్టి పెట్టాలి” అని ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సెక్రటరీ బాల గోవింద్ రాజ్ సూచించారు. టీఎఫపీసీ చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ కూడా.. టికెట్ ధరలపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం వల్ల చిన్న సినిమాలకు మంచి జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. “పెద్ద సినిమాలకు టిక్కెట్ రేట్లు పెంచడం వల్ల చిన్న చిత్రాలపై భారం పడుతోంది. ఏడాదికి రిలీజయ్యే చిత్రాల్లో చిన్న చిత్రాలే 90 శాతం ఉన్నాయి. కేవలం 10 శాతం మాత్రమే పెద్ద చిత్రాలు ఉంటున్నాయి. చిన్న చిత్రాలకు డిజిటల్ రైట్స్ విషయంలో యూ ఎఫవో క్యూబ్ ధరలు అధికంగా ఉన్నాయి. మిగతా రాష్ట్రాలో రూ.1500 ఉంటే మన దగ్గర పది వేలు వారానికి వసూలు చేస్తున్నారు” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను ‘పుష్ప-2’ నిర్మాతలు నవీన్ యెర్నేని, రవిశంకర్.. తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలసి పరామర్శించారు. అతడి తండ్రికి రూ.50 లక్షల చెక్కు అందజేశారు. బాలుడికి అందిస్తున్న చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. “ఇక ఈ విషయాన్ని రాజకీయం చెయ్యొద్దు. సినీ హీరోల ఇళ్లపై దాడులు చెయ్యొద్దు. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నా” అన్నారు. సినీ పరిశ్రమ విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, పరిశ్రమ ఎక్కడికీ వెళ్లడం లేదని.. వదంతులను ఎవరూ నమ్మొద్దని ఆయన స్పష్టం చేశారు. అల్లు అర్జున్ ఇంటిపై ఓయూ జేఏసీ నేతల దాడిని ఆయన ఖండించారు.



## కల్యాణలక్ష్మీ, షాదిముభారక్ చెక్కుల పంపిణీ

### చెక్కుల పంపిణీలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి,తలకొండపల్లి డిసెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:- మండలంలో 78 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సోమవారం పంపిణీ చేశారు.మండలంలో దేవకీ గార్డెన్‌లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదిముభారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలో భాగంగా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కల్వకుర్తి అభివృద్ధి ప్రాధికార కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్న అధికారులు

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 23:( వార్త మిర్రర్) : నారాయణపూర్ మండలం లోని కొత్తగూడెం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహింస్తున్నారు ఈ సర్వేలో భాగంగా ప్రతి పేదవానికి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ యొక్క ధ్యేయం అని, ప్రజా పాలనలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లు ప్రతి ఒక్కరు ఈ సర్వేలో పాల్గొనీ వారి వివరాలు నమోదు చేసుకోవాలనీ గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గణం అంజయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ జంగయ్య, కోరారు.



## కలసపాటి డెవలపర్స్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

### కష్టపడి పని చేస్తే రియల్ ఎస్టేట్ రంగంలో రాణిస్తారు-సిఎండి రామకృష్ణారావు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : కే బి హెచ్ పి కలసపాటి డెవలపర్స్ కార్యాలయంలో 2025 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీ ని కలసపాటి డెవలపర్స్ సి, ఎండి రామకృష్ణారావు (ఆర్ కె) మార్కెటింగ్ సిబ్బందితో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించారు, ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రియల్ ఎస్టేట్ రంగంలో కష్టపడి మంచి పేరు సంపాదించుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు, కస్టమర్లకు నమ్మకంగా ఉంటూ వారికి అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఇన్వెస్ట్ చేపించి వారిని ఆర్థికంగా నిలబెట్టాల్సిన బాధ్యత మన పైన ఉందని అన్నారు, ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్లు బండారు మనుదీప్, మహమ్మద్ జిశాన్ అలీ, దేవుడు నాయుడు, రమేష్, ఎల్లేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాకేష్, పాండు, రామారావు, వలి, రామన్ తదితర మార్కెటింగ్ డైరెక్టర్లు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రైతు ఖాతాల్లోకి రూ. 530 కోట్ల సన్నాల బోనస్

మినహా 32 జిల్లాల్లో 7,624 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 46,02,099 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. ఇందులో సన్న రకం 18.07 ఎల్ఎంటీ కాగా, దొడ్డు రకం 27.95 ఎల్ఎంటీ. నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, రంగారెడ్డి, మెదక్ ఉమ్మడి జిల్లాల్లో కొనుగోళ్ల ప్రక్రియ ముగింపు దశకు చేరుకోగా, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లో ఇంకా కొనుగోళ్లు సాగుతున్నాయి. సంక్రాంతి వరకు మరో 10 ఎల్ఎంటీల వరకు ధాన్యాన్ని సేకరించే అవకాశం ఉన్నట్లు పౌరసరఫరాల సంస్థ అధికారులు అంచనా వేస్తున్నారు. బోనస్‌తో సంబంధం లేకుండా... ఇప్పటివరకు కొనుగోలు చేసిన 46.02 ఎల్ఎంటీ ధాన్యానికి రూ.10,675.15 కోట్లు చెల్లించాల్సి ఉండగా, రూ.9,890.46 కోట్లు రైతుల ఖాతాల్లోకి జమచేశారు. ఇంకా రూ.784.69 కోట్లు రైతుల ఖాతాల్లోకి చేరాల్సి ఉంది. రాష్ట్రంలో ఈసారి అత్యధికంగా కోటీ 50 లక్షల మెట్రిక్ టన్ను ల మేర ధాన్యం దిగుబడి అయినట్లు ప్రభుత్వం చెపుతోంది. 91 ఎల్ఎంటీలు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేసింది. నాణ్యమైన రకాలకు చెందిన బియ్యాన్ని ఇప్పుడే క్వింటాలుకు రూ. 6వేల వరకు విక్రయిస్తున్నారు. ధాన్యం విక్రయాల్లో ఇప్పటివరకు అత్యధికంగా నిజామాబాద్ జిల్లా నుంచి 4,90,906 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విక్రయించారు. తరువాత స్థానంలో కామారెడ్డి జిల్లాలో 4,36,979 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విక్రయించారు. ఈ రెండు జిల్లాల్లోనే (ఉమ్మడి నిజామాబాద్) ఏకంగా 9.27 ఎల్ఎంటీల ధాన్యం కొనుగోలు చేయడం గమనార్హం. రాష్ట్రంలో కొనుగోలు చేసిన ధాన్యంలో 20 శాతానికి పైగా ఇక్కడి నుంచే కావడం విశేషం. తరువాత స్థానాల్లో ఉమ్మడి నల్లగొండ, కరీంనగర్, మెదక్, వరంగల్ జిల్లాలు ఉన్నాయి.

# పుష్ప2 భారీ కలెక్షన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను పడిందా!

### పుష్ప రాజు అల్లు అర్జున్ పై సీఎం ఆదేశాలతో ప్రజాప్రతినిధుల ప్రకటనల దాడి జరుగుతుందా..!

### ఏ ప్రభుత్వము సినిమా రంగంపై చెయ్యేనీదాడి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చేస్తుంది.!





భాగ్యనగరం వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ఆంధ్ర తెలంగాణలో సినిమా రంగంలో గత ఎన్నో సంవత్సరాలుగా సినిమా హీరోల అభిమానులు, సినిమా రిలీజ్ లో ఉత్సవాలు చేస్తారు, హంగామా చేస్తారు, గతంలో కూడా ప్రమాదవశాత్తు చాలామంది అభిమానులు చనిపోయారు, వారికి ఆ హీరోలు ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ వస్తున్నారు, సినిమా హీరోలు సినిమాలోనే కాకుండా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు, ఉదాహరణకు నందమూరి బాలకృష్ణ క్యాన్సర్ బాధితులకు తన సేవా కార్యక్రమాలు చేస్తున్నారు, సూపర్ స్టార్ మహేష్ బాబు చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్ లు చేయించడంలో తన కృషి చేస్తున్నారు, మెగాస్టార్ చిరంజీవి బ్లడ్ బ్యాంక్ తో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు, ప్రభాస్, విక్టరీ వెంకటేష్, నాగార్జున, నాని, ఇలా తెలుగు సినీ పరిశ్రమలో సినిమా హీరోలు తమ వంతు బాధ్యతగా చేస్తూ వస్తూనే ఉన్నారు, సినిమాలోని హీరో ల కాకుండా నిజజీవితంలో కూడా హీరోగా నిలబడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయి, తెలుగు రాష్ట్రాల్లో తుఫానులు సంభవించినప్పుడు, ప్రజలకు ఆర్థికంగా అండగా నిలిచింది సినీమా హీరోలే... కరోనా విజృంభించినప్పుడు ప్రజలకు అండగా నిలిచింది సినిమా హీరోలే..అనారోగ్యంతో చనిపోతూ మా హీరోని కలవాలని ప్రకటన ద్వారా తెలుసుకున్న హీరోలు అభిమానిని ఆదరించి ఆర్థికంగా ఆదుకున్నారు, ఈ విషయం అందరికీ తెలుసు, తెలుగు రాష్ట్రాలకు సినిమా ఇండస్ట్రీ అండగా ఉంటుందనేది జగమెరిగిన సత్యమే, కానీ పుష్ప 2 సినిమా విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సినిమా హీరోని జైల్లో వేయడం, ఇంత రచ్చ ఎందుకు చేస్తుంది.. పుష్ప 2 విడుదలైన నుంచి భారీ కలెక్షన్ల రాబట్టడం రికార్డుల హవా కొనసాగిస్తున్న ఈ చిత్రం ప్రభుత్వం కన్ను పడిందా. ! కాంగ్రెస్ బడా నాయకుల చూపు పడిందా.! పుష్ప 2 పై కుట్ర జరుగుతుందని స్పష్టంగా తెలుస్తుంది, భారీ కలెక్షన్లు సాధించిన సినిమా నిర్మాతల నుండి. దోచుకునే ప్రయత్నమే ఈ హంగామా..! అసెంబ్లీ సమావేశాల సాక్షిగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సమస్యలపై ప్రభుత్వం చర్చించాల్సిన సందర్భంలో పుష్ప 2 సినిమాపై ఒక సీఎం మాట్లాడడం, తెల్లారేసరికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నుంచి ప్రతి ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ, తీన్మార్ మల్లన్న నుంచి కాంగ్రెస్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నుంచి ప్రతి ఒక్కరు సినిమా హీరో అల్లు అర్జున్ టార్గెట్ చేస్తూ.. విష ప్రకటనలు చేస్తూ త్రిబుల్ ఆర్ సినిమా కు వచ్చిన జాతీయ అవార్డుని క్యాన్సిల్ చేయాలని, హీరో ఇంటిపై ఓయూ విద్యార్థులతో దాడి చేయడం,రకరకాల కామెంట్లతో సినీ రంగంపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం, ఎవడి లబ్ధి కోసం ఈ దాడులు, ఎవడి ఆదేశాలతో ఈ ప్రకటనలు, ప్రజలు చూస్తున్నారు, అల్లు అర్జున్ అభిమానులు చూస్తున్నారు, సినిమా అభిమానులు చూస్తున్నారు, ఈ పరిమాణాల నష్టం ప్రభుత్వానికా. .! సినీ పరిశ్రమకా..! వేచి చూద్దాం..!



## మాజీ ప్రధాని పీ.వీ. సేవలు చిరస్మరణీయం

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకలు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ తొలి తెలుగు ప్రధాని, మన జిల్లా వాసి కావడం, మన తెలుగు జాతికి ఎంతో గర్వకారణమని వక్తలు అభిప్రాయపడ్డారు. పీవీ నరసింహారావు పదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం సంతోషంగా ఉందని పి.వి. నరసింహారావు 1991లో మనదేశ ఆర్థిక సంక్షోభ సమయంలో వివిధ ఉదారవాద సంస్కరణలను ప్రవేశపెట్టి దేశం దివాలా తీయకుండా రక్షించిన మహనీయుడని, ఆయన జీవితం ఎందరికో ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సిద్దిపేట జిల్లా పర్యటనలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

### తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో

### ఘన స్వాగతం పలికిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఇంచార్జ్ సీపి అఖిల్ మహాజన్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 : సిద్దిపేట జిల్లా ఐడిఓసి కి ఉదయం 10:57 ని.లకు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఇంచార్జ్ సీపీ అకిల్ మహాజన్ లు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. మొదటగ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్ అనంతరం ఐడీఓసీ మొదటి అంతస్తులోని స్టేట్ ఛాంబర్ లో తేనేటి విందును స్వీకరించి కలెక్టర్, సీపీ లతో ముచ్చటించారు. అనంతరం 11:33 ని.లకు ఐడిఓసి నుండి సిడిపేట రూరల్ యంపీడిఒ కార్యాలయ సమీపంలో నిర్వహిస్తున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) 43వ రాష్ట్ర మహాసభ కార్యస్థలికి బయలు దేరారు.ఈ సందర్బంగా సిరిసిల్ల సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ ఇంచార్జ్ సిపి అఖిల్ మహాజన్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ సిద్ధిపేట జిల్లాలో పర్యటనలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ బందోబస్తూ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుధేవరావు, టూటౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రి టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్,సిద్దిపేట రూరల్ సి ఐ శ్రీను, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ పరిశ్రమ అనుమతి రద్దు చేయాలని మంత్రివర్యులకి వినతిపత్రం అందసిన గుగ్గిళ్ల,తిమ్మాయ పల్లి గ్రామస్తులు

### సానుకూలంగా స్పందించిన మంత్రులు

### అతి త్వరలో సానుకూలంగా స్పందించి అనుమతులు రద్దు చేసెల కృషి చేస్తానని హామీ



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల, తిమ్మయ్యపల్లి గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఇథనాల్ పరిశ్రమ అనుమతులు ఇచ్చారు. ఇతనాయిల్ పరిశ్రమ వేంటనే రద్దు చేయాలని సోమవారం హైదరాబాద్లో స్వర్గీయ మాజీ ప్రధాని పివి నరసింహారావు 20వ వర్ధంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించిన అనంతరం డాక్టర్ ఎన్వి సుధా కిరణ్ రావు ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పోన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండారి లక్ష్మణ్, గార్లకు ఇథనాల్ పరిశ్రమ అనుమతులు రద్దు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. సానుకూలంగా స్పందించిన మంత్రులు పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని మంత్రులు హామీ ఇచ్చినట్లు గ్రామ ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగభూషణం,గుగ్గిళ్ల శంకర్ బాబు, చెప్యాల నర్సగౌడ్,శంకరచారి,కొంకటి సురేష్,రంజిత్,కొంకటి సురేష్, సతీష్, రాకేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## చింతపల్లిలో 108 అబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన బాలు నాయక్

చింతపల్లి డిసెంబర్ 23 వార్త మిర్రర్ : చింతపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 108 అబులెన్స్ వాహనాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,108 అబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ ను వైద్య అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్చేందుకు 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.ప్రస్తుతం ఉన్న వాహనాలు పాతబడిపోవడంతో తరచుగా మొరాయిస్తుండడం వలన అత్యవసర సేవలను అందించలేకపోవడంతో తిరిగి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సేవలందించేందుకు కొత్త వాహనాలను విడుదల చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,వైస్ ఎంపీపీ యాది గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,జిల్లా అధికార ప్రతినిధి ముచర్ల యాదగిరి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,పీఏసీ ఎస్ చైర్మన్ వెంకటయ్య,మాజీ ఎంపీటీసీలు వెంకట్ నర్సింహా రెడ్డి,కాసారపు శ్రీను,నర్సింహా, మాజి కో ఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, జహంగీర్,మాజి సర్పంచ్ జితేందర్ రెడ్డి,గుండ్ల పల్లి నర్సింహా రెడ్డి, పుల్సింగ్,పురుషోత్తం రెడ్డి,రాములు, కోశాధికారి కొండల్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్,కట్ట మహేష్ ,దాసరి రాజు, భైకం రాములు,మెండ వెంకటయ్య,శేఖర్,గోవింద్ రవి,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు కేంద్ర బిందువులా హైదరాబాద్ బస్తీలు

### బస్తీవాసులు ఆత్మగౌరవంతో బతికేలా చూడడం ప్రభుత్వాల బాధ్యత

### గ్రామ ప్రాంతాల నుండి బతుకుదెరువు కోసం బస్తీలకు వలస వచ్చిన వారిలో బీసీలే అధికం

### ఇప్పటికీ అందని రేషన్ కార్డులు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు

### బస్తీ బాటలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : వివిధ గ్రామాల నుండి జిల్లాల నుండి బతుకుదెరువు కోసం హైదరాబాద్ మహానగరంలోని బస్తీకులకు చేరుకున్న బీసీ ఎస్సీ ఎస్టీలు నగరంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు.. బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారి పద్మావతి నేతృత్వంలో ముషీరాబాద్ 89వ డివిజన్లోని బాపునగర్ బస్తీలో ఏర్పాటు చేసిన బస్తీ పాట కార్యక్రమానికి పెద్ద ఎత్తున బస్తివాసులు హాజరై తమ సమస్యలను నివేదించారు. బస్తీ వాసులు కరెంటు పోల్స్ లేవని, చరవాణి వెలుగుతో నిరసన వ్యక్తం చేశారు ..బస్తీ వాసులు తమకు కరెంటు సరిగ్గా ఉండటం లేదని దీనివలన ఆడపిల్లలకు తమ బస్తీలో రక్షణ లేదని ఆవేదన వక్తం చేసారు. డ్రైనేజీ, వాటర్ సమస్యలు అతల కుతుళం చేస్తున్నాయని అన్నారు. తార, బిక్షపతి, విమల, శారదా తదితర స్థానికులు పింఛలు అప్లై చేసిన రాలేదని చెప్పారు. ఆధార్ కూడా ఇవ్వలేదని రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్ని పథకాలకు రేషన్ కార్డు కావాలని ఏ పథకాలు ఇస్తాలేరని ఆవేదన వక్తం చేసారు. తదనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో దాసు సురేష్ మాట్లాడుతూ శ్రమజీవులైన బస్తీ వాసులు బతుకుదెరువు కోసం గ్రామాల నుండి వివిధ జిల్లాల నుండి వచ్చినవారే అధికంగా ఉన్నారన్నారు .. కూలీ నాలితో సంపాదించే సొమ్మంతా పిల్లల చదువు కోసం వైద్యం నిమిత్తం ఖర్చు అవుతుందని అందుకే ప్రతి డివిజన్లో ప్రభుత్వ పాఠశాలను, కళాశాలలను , 25 పడకల ఆసుపత్రి, షాదీఖానాలు కమ్యూనిటీ హాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. కుటుంబాలు ఆత్మగౌరవంతో బతికేలా వారికి ఎలక్ట్రిక్ ఆటోలు కార్లు సబ్సిడీ రూపంలో బ్యాంకుల సహకారంతో అందజేస్తే ఆయా కుటుంబాలకు ఉపాధి లభించి ఆత్మగౌరవంతో జీవిస్తారన్నారు.. బస్తీ వాసులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా బస్తీ వాసులకు తాము సహకరిస్తామన్నారు.. బస్తీలలో యువత మహిళా నాయకత్వాన్ని నిర్మాణం గావించి వారిని రాజకీయంగా ముందుకు నడుపుతామని తెలిపారు.. ఇప్పటినుండి అన్ని డివిజన్లో తమ కార్యక్రమాలను తీవ్రతను చేయనున్నట్లు దాసు సురేష్ తెలిపారు.. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు దాసు సురేశ్ స్పందిస్తూ ఇటీవల అల్లు అర్జున్ ఉదంతంలో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన భారతి అనే యువతి పట్ల హీరో అల్లు అర్జున్ అనుచ్చితంగా వ్యవహరించటం పట్ల బస్తీ వాసులు తీవ్ర అసహనం వ్యక్తం




చేస్తున్నారన్నారు .. తమవీ ప్రాణాలేనని , తమ జీవితాలకు విలువ ఉటుందని , చట్టం ముందు అందరూ సమానమేనని వివరించారు. సినీ తారలు సినిమాలో మాత్రమ. హీరోలనీ ప్రజల ప్రాణాలతో చలగాటమాడితే తీవ్రపరిణామాలుంటాయని హెచ్చరించారు.. తారలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నారు...భారత దేశంలో పుట్టిన ప్రతీ మానవుడికి , పుట్టిన ప్రతి ప్రాణం కి, సమాన విలువ ఉంటుందని.దురదృష్టవశత్తు నేడు న్యాయం సంపనులకు మాత్రమే అందుబాటులో ఉందనీ ,. పేదలకు న్యాయం పొందడం గుదిబండలా మారిందని తెలిపారు . పేద ప్రజల తమ హక్కులను కాపాడుకునేవిదంగా ప్రభుత్వం సహకరించాలని ,బస్తీ వాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారి ఆత్మగౌరవం కాపాడాలని, దాసు సురేష్ సీఎం రేవంత్ రెడ్డి కి సూచించారు. ఈ కార్యక్రమంలో బాపూ నగర్ బస్తి పెద్దలు సత్యనారాయణ, తాళ్ళపాక భాగ్య లక్ష్మి , రాష్ట్ర మహిళా కార్యదర్శి , రాధిక ముదిరాజ్ , జ్యోతి గౌడ్ , లక్ష్మి , బొమ్మ నరేందర్ ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ భారత మురళీధర్ , మరియు అనేకమంది స్థానిక బస్తివాసులు పాల్గొన్నారు

# రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్




దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ : రైతు దినోత్సవానికి పురస్కరించుకొని సోమవారం నాడు చందంపేట మండలం కంబాలపల్లి గ్రామంలో రైతు వేదిక లో నిర్వహించిన భూ సమస్యలపై భూభారతి చట్ట 2024 రూపకర్త సునీల్,లచ్చిరెడ్డి లతోకలిసి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గంలో ఉన్న రైతుల భూమి సమస్యల గురించి రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి బి బ్లాక్ లో ఉన్న భూములను పట్టాలు చేయిస్తాను అని ఆయన అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా 2020 నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రతి లావాదేవీకి సంబంధించి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబర్, టెలిఫోన్ నంబర్‌తో సహా అన్ని వివరాలు కళ్లకు కట్టినట్టుగా పరాయిల చేతుల్లోకి వెళ్లాయని అని ఆయన అన్నారు. తెలంగాణ భూభారతి %-% (భూమిపై హక్కుల రికార్డు) చట్టం - 2024 చేయడానికి తలెత్తిన పరిస్థితులను కూలంకుషంగా వివరించారు.ఈ భూభారతి కొత్త చట్టం ప్రవేశపెట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో యాజమాన్యపు హక్కులున్న ఒక కోటి 52 లక్షల ఎకరాల భూములకు సంబంధించిన వివరాలను భద్రపరచడమే కాకుండా అర్హులైన ప్రతి భూ యజమాని హక్కులను కాపాడటానికి చట్టాన్ని సమర్థవంతంగా పూర్తి స్థాయి ఉపయోగపడే చట్టాన్ని తీసుకొచ్చిందని విశ్వాసం కల్పించాం అన్నారు.ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకుంటే ఆ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేసి, తెలంగాణ ప్రజలకు ద్రోహం, మోసం చేసి సంపూర్ణ సమాచారం క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న కంపెనీల చేతుల్లోకి బదిలీ అయింది అన్నారు. మన దేశానికి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తున్న నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ వ్యవస్థ ఉన్నప్పటికీ, కాదని మన దేశానికి ఏమాత్రం సంబంధం లేని కంపెనీల చేతుల్లో సమస్త సమాచారం పెట్టారు అని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి వ్యవహారాలను పరిశీలిస్తే ప్రభుత్వ భూములు, దేవాలయాల భూములు, భూదాన్ భూములు, లేదా ప్రైవేటు భూముల యజమానుల పేర్లు మార్చడం కావొచ్చు, జరిగిన దురాగతాలు, దుర్మార్గాలు అనేకం జరిగాయి.అనేక సంక్లిష్టాలతో కూడుకున్నందున అవగాహన చేసుకోవడానికి కొంత సమయం తీసుకున్నాం. కొంచెం ఆలస్యమైనప్పటికీ ధరణి చట్టంతో ఇబ్బంది పడిన బాధల నుంచి విముక్తి కోసం ప్రజలు హర్షించే విధంగా వారి సూచనలకు అనుగుణంగా భూ భారతి చట్టం -2024 తెచ్చాం" అని ఎమ్మెల్యే బాలు నాయక్ వివరించారు.వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఒక్క ఆయకట్టుకు సాగునీరు ఇవ్వలేకపోయారని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయంలోనే ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్ట్ లు ప్రారంభమయ్యాయని తెలిపారు. గత పాలకుల అడ్డగోలు విధానాల వల్లే ఇప్పుడు తమ ప్రభుత్వ హామీల అమలులో కొంత జాప్యం జరుగుతోందని వివరించారు. రైతుల పట్ల ప్రజా ప్రభుత్వానికి అపారమైన ప్రేమ ఉందని, రైతులను భావోద్వేగంగా భావిస్తామని, ఏడాది కాలంలో రైతులకు చేసిన మేలులే తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే బాలు నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ఎఫ్ ఛైర్మెన్ సునీల్ కుమార్, అధ్యక్షులు లచ్చి రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి,మాజి జడ్పీటిసి బుజ్జి లచ్చిరాం నాయక్,మాజి ఎంపీపీలు ముత్యాల సర్వయ్య, గోవింద్,బిక్కు నాయక్,మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, ఆర్డీఓ రమణా రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్,మాజి ఎంపీటీసీ ముత్యాల చంద్ర శేఖర్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు సాదిక్,మాజీ సర్పంచ్ రంగయ్య,గ్రామ నాయకులు బద్దెల సత్యనారాయణ, హన్మ నాయక్, బొమ్ము శ్రీను,సీత శ్రీను, గుణబోయిన బొజ్జయ్య,ముత్యాల పరమేష్, చిరబోయిన వెంకటయ్య, నడింపల్లి శ్రీను,చిరబోయినా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ మెట్రో నిర్మాణానికి కేంద్రం పూర్తి సహకారం: ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి లంక దినకర్



విశాఖ పట్నం,వార్త మిర్రర్ : త్వరలో 11500కోట్ల రూపాయల వ్యయంతో 46 కిలోమీటర్ల పొడవు గల విశాఖ మెట్రో రైలు మార్గం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, 20 సూత్రాల పథకం అమలు ఛైర్మన్ లంక దినకర్ పేర్కొన్నారు. సోమవారం లాసన్స్ బే కాలని నగర బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్లు అధికారంలోకి రావడంతో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. దానిలో భాగంగా ఉత్తరాంధ్ర అభివృద్ధిపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించా మన్నారు. విశాఖ నగర ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం కోసం నిపుణులతో డిపిఆర్ సిద్ధం చేసిందని, దీని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుం దన్నారు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో 20 సూత్రాల పథకం అమలు విషయమై నేటి నుంచి ఈ నెల 28వ తేదీ వరకు ఆయా జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో పూర్తి స్థాయి సమీక్షలు నిర్వహిస్తా మన్నారు. ఇలా రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో ఈ పథకం అమలు తీరు తెన్నులను మే నెలాఖరు సరికి పూర్తిగా సమీక్షించి వాటి తుది నివేదికలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు సమర్పిస్తా మన్నారు. వాటి ఆధారంగా వారు తగు నిర్ణయాలు తీసుకుంటా రన్నారు. రాష్ట్ర ప్రగతికి ప్రాణవాయువు వంటి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం రానున్న రెండున్నర సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల వ్యవధిలో పూర్తి అవుతుందన్నారు. దీని నుంచి విశాఖ నగరానికి 23.44 టిఎంసి లనీరు కేటాయించా రన్నారు. ఇది పూర్తయితే విశాఖ నగర నీటి కష్టాలు తీరు తాయన్నారు. సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం కోసం ముడసర్లోవలో 150 కోట్ల రూపాయల వ్యయంతో 52 ఎకరాల విస్తీర్ణంలో 12 అంతస్తుల భవన సముదాయం రాబోయే 20 నెలల కాల వ్యవధిలో పూర్తి కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ పథకం క్రింద గ్రామాల్లో ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగు నీరు అందించే కార్యక్రమం శర వేగంగా జరుగుతుందన్నారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పారిశ్రామి కావసరాల కనుగుణంగా టెక్నికల్ ఎడ్యుకేషన్ సిలబస్ మార్పు చేయడం అభినందనీయ మన్నారు. దీని వల్ల పారిశ్రామికా భివృద్ధి శీఘ్రగతిన జరగడమే కాకుండా రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కూడా బాగా మెరుగవుతా యన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్టిఆర్ ఆరోగ్య శ్రీ పథకాలను మిళితం చేసి సమర్థవంతంగా అమలు చేస్తా మన్నారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మురళీ మోహన్, మహిళా మోర్చ నాయకురాలు ఉమ్మిడి సుజాత, బీజేపీ నగర అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర పాల్గొన్నారు.

# రుషికొండ సౌత్ వైపు రోడ్డు ప్రజలకు మళ్లీ అందుబాటులోకి ఫలించిన ఎంపీ శ్రీభరత్ చొరవ



విశాఖపట్నం వార్త మిర్రర్ రుషికొండ బీచ్ సౌత్ వైపు రోడ్డు, గత టీడీపీ ప్రభుత్వ హయంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మితమై, కొన్ని అనివార్య కారణాలతో మూసివేయబడి ఉండేది. ఇప్పుడు, కూటమి ప్రభుత్వంలోని ఎంపీ శ్రీభరత్ చొరవతో మరమ్మతులు చేపట్టి, ఈరోజు ఈ రోడ్డు తిరిగి ప్రజల సేవకు అందుబాటులోకి తెచ్చారు. ఈ రోడ్డు పునఃప్రారంభంతో రుషికొండకు వచ్చే పర్యాటకులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు, ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్‌కు గణనీయమైన ఊరట లభించనుంది. రుషికొండ పర్యటనకు వచ్చే పర్యాటకులు ఈ కొత్త మార్గాన్ని వాడుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్యాలెస్ కోసం మూసివేసిన రోడ్డు ప్రజలకు అందుబాటులోకి, గత కొన్ని సంవత్సరాలుగా ఈ రోడ్డు కేవలం ఒక ప్యాలెస్ అవసరాల కోసం మాత్రమే వినియోగించబడింది. దీంతో స్థానికులు మరియు పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను కూటమి ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించి, మరమ్మతులు చేపట్టి తిరిగి ఈ రోడ్డును ప్రజల ఉపయోగం కోసం తెరవడం విశేషం.

### పర్యాటక అభివృద్ధికి తోడ్పాటు

ఈ దక్షిణ వైపు రోడ్డు పునఃప్రారంభం రుషికొండ పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి మరింత ఊతం అందిస్తుంది. రద్దీ తగ్గడంతో పాటు, బీచ్ సందర్శించే వారి అనుభవం మరింత ఆనందదాయకంగా మారుతుంది. ఈ రోడ్డు బీచ్ పర్యాటకులకు ముఖ్యమైన ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడనుంది.

### విశేష కార్యక్రమంలో ప్రముఖుల హాజరు

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు శ్రీ పల్లా శ్రీనివాస రావు గారు, శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ గారు, VMRDA ఛైర్మన్ శ్రీ ప్రణవ్ గోపాల్ గారు, APCOSGFL ఛైర్మన్ శ్రీ గండి బాబ్జీ గారు, ఎన్టీఆర్ వైద్య సేవ ఛైర్మన్ శ్రీ సీతంరాజు సుధాకర్ గారు, జనసేన భీమిలి ఇన్చార్జి శ్రీ పంచకర్ల సందీప్ గారు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు ప్రాధాన్యం:

ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "ప్రజల అవసరాలు మరియు విశాఖపట్నం పర్యాటక అభివృద్ధి మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. రుషికొండ బీచ్ అభివృద్ధిలో దక్షిణ వైపు రోడ్డు తెరవడం ఒక కీలక ముందడుగు. ఇది పర్యాటకులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది," అని అన్నారు.. ఈ రోడ్డు తెరవడంతో ప్రజలు మరియు పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విశాఖపట్నం పర్యాటక రంగంలో అభివృద్ధి కి ఇది మరింత దోహదం చేస్తుంది.

# సామాజిక బాధ్యతతో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియంత్రణకు కృషి చెయ్యాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ డిసెంబర్ 23:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో అధికంగా పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యని నియంత్రించేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగం గా పట్టణంలోని వ్యాపారస్తులకు, షాపింగ్ మాల్స్ కి, ప్రజలకు, ప్రయాణికులకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించేందుకు సోమవారం మున్సిపల్ సిబ్బంది, పోలీస్ అధికారులు, ప్రజా ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు కలసి పట్టణంలోని ఫ్లైఓవర్ నుండి బస్టాండ్, డాక్టర్స్ కాలని, గణేష్ మార్కెట్, పెద్ద బజార్ గుండా రాజీవ్ చౌక్ మీదుగా కూరగాయల మార్కెట్, డాక్టర్స్ కాలనీ తిరిగి బస్టాండ్ వరకు ట్రాఫిక్ నియంత్రణ అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో రోజు రోజుకు జనాభా, వ్యాపార సంస్థలు పెరుగుతున్న పెరుగుతున్న జనాభా ప్రకారం కావాల్సిన వసతులు మాత్రం గత 20 సంవత్సరాలుగా ఏమాత్రం మారలేదని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఒకే ఒక్క ప్రధాన రహదారి ఉండటం మూలాన, వ్యాపార సంస్థలు అన్ని ఒకే రోడ్డుపై ఉండటం మూలాన రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య అధికమవుతుంది అని అన్నారు. గత వైఫల్యాల గురించి చర్చించుకోవడం మానేసి సమస్య పరిష్కారం కోసం మనం చేయాల్సిన కార్యాచరణ ఏంటని ఆలోచించి. గత నెల రోజులుగా ప్రతీ రోజూ రోడ్డుపై ఉన్న వ్యాపారస్తులకు , ప్రజలకు తగు సూచనలు చేస్తూ పోలీస్, మున్సిపల్ అధికారులు శ్రమిస్తున్నారన్నారు. కేవలం ప్రజా ప్రతినిధులను, అధికారులను సామాజిక మాధ్యమాల్లో ప్రశ్నించడం, విమర్శించడం కాకుండా తమ వంతు బాధ్యతగా ప్రతీ పౌరుడు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తూ పరిష్కారం వెతకాలన్నారు. అందరం బాధ్యతతో కలసి పనిచేస్తేనే ఈ సమస్యకి పూర్తి పరిష్కారం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం చేస్తున్న కార్యక్రమాలు, తీసుకుంటున్న నిర్ణయాలు వ్యాపారులను, ప్రజలను తాత్కాలికంగా కొంచెం ఇబ్బంది పెట్టినా దీని ఫలితం భవిష్యత్తులో తెలుస్తుంది అన్నారు. ఇప్పుడు నన్ను విమర్శించినా పర్వాలేదు కానీ భవిష్యత్తులో నేను తీసుకున్న నిర్ణయాన్ని మీరే అభినందిస్తారన్నారు. ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారులు ప్రతిఒక్కరూ అధికారులకు సహకరించాలన్నారు. అందరం కలిసి ట్రాఫిక్ సమస్యని సునాయాసంగా పరిష్కరించగలమనే సందేశాన్ని పంపేందుకే అవగాహన ర్యాలీ నిర్వహించామన్నారు. ర్యాలీ విజయవంతం చేసిన పోలీస్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, సంఘాల నాయకులకు, రైస్ మిల్లర్స్, డాక్టర్స్ యూనియన్, ప్రజలకు, బిఎల్ఆర్ బ్రదర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. ర్యాలీలో డిఎస్పి కె. రాజశేఖర్ రాజు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ గోవర్ధన్,ప్ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, కౌన్సిలర్లు ఎం.నర్సిరెడ్డి, డి. శేఖర్ రెడ్డి, కొమ్మన నాగలక్ష్మి, పందిరి అనిత, గంధం రామకృష్ణ, రుణాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొడిల సైదులు, డి. రవితేజ, బెజ్జం సాయి, కాంతరెడ్డి, అమృతరెడ్డి, మున్సిపల్ టీపిఓ సోమయ్య, టీపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పోలీసు సీఐలు కరుణాకర్, పి.నాగార్జునలు పాల్గొన్నారు.



## ఘనంగా సంజీవని పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

పీ. ఏ.పల్లి డిసెంబర్ 23 వార్త మిర్రర్ : పీఏపల్లి మండలం చిన్న అడిశర్లపల్లి గ్రామ పరిధిలోని సంజీవని పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వాహకులు నిర్వహించారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఫాదర్ ప్రభాకర్ హాజరయ్యారు.సెమీ క్రిస్మస్ వేడుకలలో భాగంగా విద్యార్థులు వివిధ వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థుల డాన్సులు సాంస్కృతిక కార్యక్రమాలతో చూపరులను ఆకర్షించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ క్రీస్తు యొక్క పుట్టుకను గొప్పతనాన్ని వివరిస్తూ చేసిన ఈ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుందని చిన్నారులు అందరిని అలరించాలని వారు తెలిపారు. అలరించిన విద్యార్థులకు శాంటా క్లాస్ చిన్నారులకు బహుమతులను మిఠాయిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోలి డార్ డాక్టర్ మేనేజర్ భాస్కర్ ప్రిన్సిపల్ ఫాదర్ రాజా పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రాండ్‌గా సెమీ క్రిస్మస్ ప్రోగ్రామ్

విశాఖపట్నం వార్త మిర్రర్ జగదాంబ ట్రినీటి లూథరన్ చర్చి లో ఈ ఎస్ ఐ హాస్పిటల్ ఫ్యామిలీస్ అండ్ చైన్ అఫ్ ఫైత్ ప్రైయర్ మెంబెర్స్ ఆధ్వర్యంలో సునీలత జూబుల్ మోహన్. ప్రతీప్.డేవిడ్.. నేరజ.యలిజబెత్తు రాణి..మీచల్..టింకు.ఏనొగ్.సెమీ క్రిస్మస్ ప్రోగ్రామ్ ను గ్రాండ్ గా జరిగించారు.. ఈ ప్రోగ్రామ్ పాటలు.. ఆరాధన. కొరియగ్రఫీ,మంచి వాక్యము తో గ్రాండ్ గా దేవునికి మహిమ కరముగా జరిగింది . ఈ కార్య క్రమమునుకు మ్యూజిక్ సాల్మన్ శ్రీను మంచి సంగీతం అందించారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 23:( వార్త మిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన పానకత్తుల యాదయ్య- అమృత కుమారుడు పానకత్తుల అనిల్ గృహమునందు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో, గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ, అభిషేకాలు, అయ్యప్ప పడిపూజ, అయ్యప్ప పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గునిగంటి రాజు, బాలగోని బాలరాజు గురుస్వామి, కొండూరు యాదయ్య గురుస్వామి, ఏపూరి మహేష్ గురు స్వామి, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బచ్చున్ కిరణ్ యాదవ్ స్వామి,బద్దుల యాదగిరి యాదవ్, యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, జనగాం సంజీవ స్వామి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు

మిర్యాలగూడ డిసెంబర్ 23:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 6 ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు అందించామని సత్వర పరిష్కారం చేయాలని కోరామన్నారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, మిషన్ భగీరథ, నీటిపారుదల, ఆర్ అండ్ బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకట్ రెడ్డి, అహ్మదుల్లా, బషీర్ అహ్మద్, ఫైర్ ఆఫీసర్ రాజు, హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా మెహ్రెన్ లు పాల్గొన్నారు.



## ఆశావర్కర్ల బస్సు జాత పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ డిసెంబర్ 23:-( వార్త మిర్రర్) : ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్ల అసోసియేషన్ చేపట్టిన బస్సు జాతకు ఆశవర్కర్లు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి కోరారు. బస్సు జాత జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ పట్టణ పిహెచ్సి మండలంలోని ఆలగడప పిహెచ్సిలో బస్సుజాత పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఆశాలకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. బస్సుజాత ఈనెల 25న నల్గొండకు వస్తుందని ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు మహేశ్వరి, స్వర్ణ, రామ శేషు పాల్గొన్నారు.



# పొలాన్ని,పాడి కేంద్రాన్ని సందర్శించిన ప్రగతి విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 23 : రైతు దినోత్సవం లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి మైతాపూర్ గ్రామంలోని పొలాన్ని, రాయికల్ పట్టణ కేంద్రంలోని కొయ్యడి మహిపాల్ రెడ్డి కి చెందిన పాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో మైతాపూర్ గ్రామంలో రైతులు, విద్యార్థులకు పంటల సాగు పద్ధతులు, కొత్త సాంకేతిక పద్ధతులు మరియు పాడి పద్ధతులపై ప్రాముఖ్యత గురించి వివరాలు తెలిపారు. విద్యార్థులు రైతులను వ్యవసాయానికి సంబంధించిన కొన్ని ప్రశ్నలు అడిగి జవాబులు తెలుసుకున్నారు. పొలాల్లో సేంద్రీయ ఎరువుల ఉపయోగం, నీటి సంరక్షణ పద్ధతులు, మరియు మెరుగైన సాగు విధానాలపై ఆచరణాత్మక అవగాహన కల్పించారు. అనంతరం కొయ్యడి మహిపాల్ పాడి కేంద్రంలో పశువుల ఆరోగ్య నిర్వహణ, పశుగ్రాసాల పెంపకం, పాల ఉత్పత్తి తదితర అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాడు. ఈ సందర్శన విద్యార్థులకు ప్రత్యక్షంగా చూసిన అనుభూతి కలిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులలో ప్రత్యక్షంగా చూసిన అనుభూతిని కలిగించవచ్చని, ఇలాంటి పర్యటన విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిఖిల్ కుమార్, రైతులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, ఏనుగుల అంజన్న, శివ నీతి గంగారెడ్డి, గోవిందుల రాజన్న, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ముగిసిన జిల్లా స్థాయి సీఎం కప్ సైక్లింగ్ క్రీడా పోటీలు

## సైక్లింగ్ క్రీడా పోటీలలో విశేష ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచిన అంబిటస్ ది స్కూల్ విద్యార్థులు

## చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 23 : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా స్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలను రంగారెడ్డి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఈ నెల 21న తుక్కుగూడలో 300 మంది సైక్లిస్టులతో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని అంబిటస్ ది స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారు. విజేతగా నిలిచిన విద్యార్థులను చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి అభినందించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ మల్లారెడ్డి పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పోటీలలో విజేతలుగా నిలిచినవారు ఈ నెల 27, 28, 29 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలకు ఎంపిక అవతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్ పర్సన్ హేమలత రాజు గౌడ్, మౌంట్ ఎల్లి పబ్లిక్ స్కూల్, అంబిటస్ ది స్కూల్ చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పిడి భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్స్ రాజు, భావన సుధాకర్, రంగారెడ్డి జిల్లా సైకిల్ అసోసియేషన్ సెక్రెటరీ రమేష్, ఆర్టీసీ బర్కత్ పుర డిపో మేనేజర్ మంజుల, వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు చిత్తరంజన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి: సిపిఎం పార్టీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 23 : ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో గత నాలుగు రోజుల నుండి సర్వే నిర్వహిస్తున్నటువంటి గ్రామ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు కి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న అధికారుల దగ్గరికి వెళ్లి పార్టీలకు అతీతంగా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, మండల కమిటీ సభ్యుడు బోయ యాదయ్య, గ్రామ శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, సబ్ శాఖ కార్యదర్శి నేరడి మహేష్ మహిళా శాఖ కార్యదర్శి రోడ్డ సోని, గ్రామ కమిటీ సభ్యులు బోయ మధు, మీసాల లింగయ్య, నక్క లింగస్వామి, సిద్ధగొని శ్రీకాంత్, సభ్యులు బోయ సాయి కిరణ్,తదితరులు పాల్గొన్నారు..



# కిష్టంపేటలో ఘనంగా మల్లన్న పట్నాలు

## డప్పుచప్పుళ్లతో, ఒగ్గు కథలతో ఒగ్గు కళాకారుల పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 23 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో ఐలేని మల్లిఖార్జున స్వామి వారికి అత్యంత ఇష్టమైన మల్లన్న పట్నాలు జవ్వాజి వారు సొంతంగా నిర్మించిన మల్లిఖార్జున స్వామి ఆలయం లో జవ్వాజి కుటుంబ సభ్యులు ఆదివారం, సోమవారం రెండు రోజులు అంగరంగ వైభవంగా జరిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఆలయం శుద్ధి, స్వామి వారికీ గంగస్నానం, రెండవరోజు స్వామివారి కళ్యాణం, నాగవెల్లి ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. సుమారు 1200 మంది ప్రజలు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక దేవి ల లగ్గబలం ముహూర్తం అత్యంత విశిష్టతను కలిగి ఉండటంతో భక్తులు మల్లన్న పట్నాలను జోరుగా నిర్వహిస్తున్నారు. పూర్వం మల్లన్న స్వామికి గొల్ల కురుమలు నిత్యం పట్నాలు వేసి మొక్కులు చెల్లి%శీ%చేవారు . కానీ రానురాను కులాలకు అతీతంగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న స్వామికి ఇష్టమైన పెద్దపట్నం, మైలపట్నం వేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. అయితే ఒగ్గు పూజారులే మల్లన్న స్వామికి పట్నాలు వేయడమనేది పురాతనం నుండి ఆనవాయితీగా వస్తోంది. కాగా గ్రామాల్లో వివిధ కులాలకు చెందిన భక్తులు అంగరంగ వైభవంగా మల్లన్న పట్నాలు జరిపిస్తుండటంతో గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది.



# ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ విందు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్

మిర్యాలగూడ, డిసెంబర్ 23:-(వార్తమిర్రర్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మిర్యాలగూడ నియోజకవర్గ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సబ్ కలెక్టర్ ఎం.అమిత్ నారాయణ్ క్రైస్తవ సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవల ఆరాధ్య దైవం క్రీస్తు జన్మదిన సందర్భంగా నిర్వహించుకునే క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తూ ప్రేమతో విందు ఏర్పాటు చేసి ప్రభువు ఆశీస్సులందరికీ చేరేలా చేస్తున్నారాన్నారు. కార్యక్రమంలో ధైవజనులకు మిర్యాలగూడ నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిఫారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరి భార్గవ్, డిఎస్పి కె . రాజశేఖర్ రాజు, తహసీల్దార్ ఎన్. హరిబాబు, అధికారులు, ధైవజనులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి

## ::: ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్

మిర్యాలగూడ డిసెంబర్ 23:-(వార్తమిర్రర్) : ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో తుంగపాడు ఆదర్శ పాఠశాల కళాశాల హాస్టల్ రూం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ పరిశీలించారు. అనంతరం జగన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు సంక్షేమ హాస్టల్లో ఆదర్శ పాఠశాలలో అనేకమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వందలాది మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు. ఇటీవల కాలంలో పీఏపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు మంచి భోజనం అందక హాస్పటల్ పాలైన మిర్యాలగూడ తుంగపాడు ఆదర్శ పాఠశాలలో అధికారుల్లో ఎలాంటి మార్పు రాకపోవడం బాధాకర మన్నారు. కుళ్లిపోయిన వంకాయలు, పాడైన అరటిపండ్లు పెట్టి విద్యార్థుల ప్రాణాలు తీస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలలో విద్యార్థులు తినే భోజనంపై ఒక ప్రత్యేక కమిటీ వేసి విద్యార్థులకు అందించవలసిన భోజనం మెనూ విషయంలో హాస్టల్ వార్డెన్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ విద్యార్థుల ప్రాణాలను ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు పాడై కుళ్లిపోయిన కూరగాయలు పెడుతున్న తుంగపాడు ఆదర్శ పాఠశాల కళాశాల వార్డెన్ ను, మిర్యాలగూడ మండలం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ను సస్పెండ్ చేయాలని విద్యార్థులకు నాన్యమైన భోజనం అందించా లన్నారు. ఇలాంటి సమస్యలు పునరావృతమయితే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ టౌన్ కార్యదర్శి నుమాన్ తరుణ్ బురాన్ సోహెల్ పవన్ కిరణ్ పాల్గొన్నారు

# అర్హులకు నూతన ఆసరా పింఛన్లు వెంటనే ఇవ్వాలి

## ::: మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 23 : గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో అనేక మంది నూతన లబ్ధిదారులు ఆసరా పింఛన్ల కోసం ఎదిరిచూస్తున్నారు. గత ప్రభుత్వనం 2022 ఆగస్టులో లో చివరిసారి మంజూరు చేసింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఏ ఒక్క నూతన పింఛన్ మంజూరు కాలేదు .ప్రతి నెల సధరం క్యాంపులు నిర్వహించుడే కానీ అందులో అరుహులైన వికలాంగులకు పింఛన్ లు మంజూరు కావటం లేదు. మరియు మంది వితంవులు కూడా నూతన పింఛన్ కోసం ఎదిరిచూస్తున్నారు. కనీసం మండలపరిషత్ కార్యాలయలలో పింఛన్ అప్లై చేసుకునే అవకాశం లేకుండా పోయింది. ఇప్పటి ప్రభుత్వం ఎన్నికల హామీలలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఆసరా పింఛన్ పెంచి ఇస్తాము అన్నది. పెంపు మాట దేవుడు ఎరుగు కానీ. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన. కనీసం పాత పద్ధతి లోనైన నూతన పింఛన్ ఇవ్వలేక పోయింది. రాష్ట్ర ప్రభుత్వం గనుక జనవరి లేదా ఫిబ్రవరి నెల నుండి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తే ఎన్నికల కోడ్ కారణం చేత నూతన పింఛన్ మంజూరుకు మరింత కాలయాపన జరిగే అవకాశం ఉన్నందున. ఆసరా పింఛన్ లబ్దిదారులను గుర్తించి వారికి వెంటనే పింఛన్ మంజూరు చేయాలి అని గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి కోరారు.



# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 23 : చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తగులు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా బూరుగు కృష్ణారెడ్డి శ్రీనివాస్ చారి గోశిక కరుణాకర్ రాగిరి కృష్ణయ్య మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం మనుధర్మ శాస్త్రం నుంచి పరిపాలించినటువంటి పరిపాలనను అంతం అందించే విధంగా బడుగు బలహీన వర్గాలు అందరికీ రాజకీయ ఫలాలను విద్యా వైద్యం అన్ని రంగాలలో అందే విధంగా మన భారత రాజ్యాంగాన్ని నిర్మించినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా కించపరిచేటట్టు మాట్లాడడం అమానుశ్రమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమిత్ షాపై సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాలని అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు బత్తుల దాసు, బోయ యాదయ్య, తూర్పునురి మల్లేశ, భావనలపల్లి స్వామి, బాతరాజు దశరథ,చికూరి ఈదయ, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తడక మోహన్, చింతకింది పాండు చిరంజీవి, బత్తుల రమేష్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు తిగుల్ల శ్రీనివాస్, నరేష్, స్వామి, ఆదిమూలం నందీశ్వర్, తదితరులు పాల్గొన్నారు..

# అల్లీపూర్ ఎఫ్ పిసిఎల్ ఆధ్వర్యంలో ఘనంగా రైతు దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 23 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అల్లీపూర్ ఎఫ్ పిసిఎల్ ఆధ్వర్యంలో సోమవారం రోజు రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో పంట మార్పిడి గురించి, సస్యారక్షణ పద్ధతుల గురించి ఏఈవో సుమలత వివరించారు. ఎఫ్ పిసిఎల్ చైర్మన్ అత్తినేని శంకర్ మాట్లాడుతూ దేశానికి రైతు ప్రాముఖ్యత ఎంతో ఉందని భూమి స్వచ్ఛతను కాపాడుతూ ఆరోగ్యకరమైన పంటలను సమాజానికి అందించాల్సిన బాధ్యత రైతుపై ఉన్నదని, రైతులు సంఘటితంగాఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమౌతుందని అది ఎఫ్ పిసిఎల్ తో మాత్రమే సులభం అవుతుంది. అనేక రకాల గ్రాంట్లు ఎఫ్ పిఓ కు ఉంటాయి కావున అల్లీపూర్ మరియు చుట్టుపక్కల గ్రామాల రైతులు ఎఫ్ పిసిఎల్ లో సభ్యత్వం తీసుకొవాలని సూచించారు. మన ఆదాయం పెంపుతో పాటు సంస్థ అభివృద్ధి సాధ్యమౌతుందని వివరించారు. ఆధునిక పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం గురించి మాజీ సర్పంచ్ లు మెక్కొండ రాంరెడ్డి, తంగేళ్ల రమేష్ లు వివరించారు. మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రం మంచిగా నిర్వహించారని కొనియాడారు. ఇట్టి కార్యక్రమం లో అధిక దిగుబడి సాధించిన రైతులను, సీఈఓ రాకేష్ ను, ఏఈవో ను



సన్మానించారు. ఇట్టి కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ రాజలింగం, కోర్డినేటర్ అనిల్, డైరెక్టర్లు ఎంబారి వెంకటేష్, రత్నాకర్ రావు, తిరుమల శంకర్, అత్తినేని రాజన్న, ఒరగంటి రాజలింగం, రాజారెడ్డి, దేవేందర్ రావు, కట్ట రాజేష్, ఒరగంటి రాజు, రైతులు పాల్గొన్నారు.



# రైతే దేశానికి వెన్నెముక : మండల విద్యాధికారి గురువరావు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 23 : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డు నందుగల శ్రీ చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ రైతుల దినోత్సవం పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను గౌరవిస్తూ రైతులకు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గురువారావు హాజరై మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముకని అన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదు భోజ్యం లేదని తెలిపారు.అనంతరం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీష్ మాట్లాడుతూ.... అందరి ఆకలి తీర్చడం కోసం నిస్వార్థంగా వ్యవసాయం చేస్తున్న రైతులే నిజమైన హీరోలని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్చార్జ్ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపల్ శ్వేత, డీన్ దుర్గాప్రసాద్, ఏవో గోపి తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడలో ఎన్ఎస్పి కాల్వను ఆక్రమించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ డిసెంబర్ 23:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణ శివారులోని సర్వే నంబర్ 626 లో ఎన్ఎస్పి డిస్ట్రిబ్యూటరి కాల్వను రాయపూడి భవానీ 12 ఫీట్ల మేర వెడల్పు, 263 ఫీట్ల మేర ఆక్రమించారని వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు నాగునాయక్, ఎ.సతీష్ కోరారు. సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ ఆ కాల్వ చివరన సబ్ జైలు వద్ద 12 అడుగుల మేర వెడల్పు ఉండగా ఎగువన తక్కువగా ఉండటం ఎలా అని ప్రశ్నించారు. 12 అడుగులున్న కాల్వ మధ్య నుండి చూసిన రెండు వైపులా ఆరేసి అడుగులు ఉండాలని అలా లేదని ముమ్మాటికీ ఎక్కువనే ఆక్రమించారని ఆయన ఆరోపించారు. రెవిన్యూ, సర్వేకె అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు తిరిగి సర్వే నిర్వహించి కాల్వ భూమి తేల్చాలని కోరారు.

# బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలన్న కుట్రలు

## హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి
## నిరసన ర్యాలీ లో ఎంపీ అనీల్ డిమాండ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 23 ...రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎంపీ అనీల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దక్కిన కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని ప్రధాని మోడీని కోరారు. కేంద్ర హోం మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంపీ అనీల్ సోమవారం బారీ ర్యాలీ నిర్వహించారు. దోమల్ గూడ ఏవీ కళాశాల నుంచి లిబర్టీ చౌరస్తా వరకు ఫోటోలను ప్రదర్శిస్తూ జై బీమ్ నినాదాలతో ర్యాలీ సాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట బైటాయించి అమిత్ షా రాజీనామా చేయాలంటూ నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అనీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చాలన్న కుట్రకు కేంద్రం తెర తీసిందని, ఈ క్రమంలోనే అంబేద్కర్ ను అవమానించేలా కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అంబేద్కర్ ఫ్యాషన్ కాదనీ, ఒక ఆలోచనావిధానమని స్పష్టం చేశారు. దేశంలోని ప్రజలందరు స్వచ్ఛగా జీవించడానికి కారణం అంబేద్కర్ అని, ఆయన వల్లనే అణగారిన వర్గాలకు చట్టసభల్లో అవకాశాలు దక్కాయని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నామనే పొగరుతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదన్నారు. రాజ్యసభలో అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడిన సమయంలో అమిత్ షా హావాభావాలు సరిగా లేవన్న ఆయన బీజేపీ అసలు నైజం ఇపుడు బయట పడిందన్నారు.రాజ్యాంగ నిర్మాతను కించపరిచిన అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిజంగా ప్రధానికి చిత్తశుద్ధి ఉంటే హోంమంత్రి పదవీ నుంచి షాను బర్తరఫ్ చేయాలన్నారు.




# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ డిసెంబర్ 23 వార్త మిర్రర్ : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సోమవారం నాడు దేవరకొండ పట్టణ పరిధిలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన క్రిస్ మస్ వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో సర్వమతాలకు సమానమైన సంపూర్ణ రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. విద్య, వైద్యం విషయంలో క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వాలతో పోటీ పడి నిరుపేదలకు సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. సమాజ నిర్మాణంలో ఆదర్శవంతులుగా, విద్యార్థినీ విద్యార్థులను ఒక బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆదర్శంగా నిలబడ్డారని అన్నారు. నిరుపేద క్రిస్టియన్లకు డబుల్ బెడ్ రూం తో పాటు రాజకీయంలో సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు. నిరుపేద క్రిస్టియన్ల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఆర్డీవో రమణా రెడ్డి, డీఎస్పీ గిరి బాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,



తహశీల్దార్ కిరణ్ కుమార్, సీఐ నరసింహులు, ఎస్సై అజ్మీరా రమేష్ నాయక్,ఎంపిడిఒ లు డానియల్ ,పాస్టర్లు,దళిత క్రిస్టియన్ల నాయకులు ప్రభు, జాను , క్రిస్టియన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహీంద్రా ట్రాక్టర్స్ తోనే రైతులకు అత్యుత్తమ సేవలు

## కొండమల్లేపల్లి ఆథరైజ్డ్ డీలర్, మెకానిక్ శేఖర్ యాదవ్



కొండ మల్లేపల్లి డిసెంబర్ 23 వార్త మిర్రర్ : రైతులకు అత్యుత్తమ సేవలు అందించడంలో మహీంద్రా ట్రాక్టర్స్ మొదటి స్థానంలో నిలిచిందని మహీంద్రా ట్రాక్టర్స్ కొండమల్లేపల్లి సర్వీస్ సెంటర్ ఆథరైజ్డ్ డీలర్, మెకానిక్ ముడిగ శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని మహీంద్రా అండ్ మహీంద్రా లక్ష్మీనరసింహ ట్రాక్టర్ మెకానికల్ వర్క్స్ అండ్ స్పేర్స్ సర్వీస్ సెంటర్ లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహీంద్రా ట్రాక్టర్స్ యజమానులు, మెకానిక్ లు, రైతులతో కలిసి కేక్ కట్ చేసి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఈనెల 23, 24న అన్ని సర్వీస్ సెంటర్లలో నిర్వహిస్తున్న కిసాన్ సేవ సర్వీస్ క్యాంప్ లో భాగంగా కొండమల్లేపల్లి సర్వీస్ సెంటర్ లో కూడా నిపుణులైన టెక్నీషియన్స్ ద్వారా అందిస్తున్న సేవలను రైతులు, ట్రాక్టర్ యజమానులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. రైతులకు ట్రాక్టర్స్ యజమానులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించడమే లక్ష్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా సెంటర్లు పనిచేస్తాయన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా మహీంద్రా ట్రాక్టర్స్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే 40 లక్షలకు పైగా కష్టమర్లను సంతోష పరుస్తూ ముందుకు సాగుతున్న మహీంద్రా ట్రాక్టర్స్ యాజమాన్యానికి, విశేషంగా ఆదరిస్తున్న రైతులకు, ట్రాక్టర్స్ యజమానులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ మెకానిక్ లు వెంకటయ్య, శేఖర్ రెడ్డి, రాజు, సైదులు, అంజి, నాగరాజు, రైతులు, ట్రాక్టర్స్ యజమానులు గణేష్ నాయక్, పాపా నాయక్, మోతిలాల్, కృష్ణయ్య, సత్యనారాయణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల,రాధాకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కల్వకుర్తి,డిసెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఉప్పల ట్రస్ట్ సహకారంతో చారిటబుల్ ట్రస్ట్,గంప లక్ష్మయ్య గుప్త ట్రస్ట్ జర్పుల రాధకృష్ణ మెమోరియల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం.కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని కర్కల్ పహాడ్ గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్,గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్,డాక్టర్ భావన, ప్రారంభించి స్వయంగా 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ లచ్చిరామ్ నాయక్ మాట్లాడుతూ మా గ్రామం మరియు చుట్టుపక్కల ఉన్న తాండల నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిభిరం చాలా ఉపయోగం అలాగే మా కడ్తాల్ మండలంలో ప్రభుత్వ దవాఖాన లేక ప్రజలు,పేదవారు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ ట్రస్ట్ ల ద్వారా ఉచిత వైద్య శిబిరం గ్రామస్థులు అదృష్టంగా భవిస్తూ ఉప్పల వెంకటేష్ ఉచితంగా మందులు ఇవ్వడం గొప్ప అని కొనియాడారు అదేవిధంగా గ్రామస్థులు,మహిళలు, యువకులు, ఉప్పల వెంకటేష్ కి



ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదయ్య,మహేష్,మైలారం రాజు,అర్జున్,బుచ్చిబాబు, వగ్గు మహేష్,సూరిగిమల్ల శేఖర్,తుడుం శ్రీశైలం, ఈరయ్య, శ్రీను, వెంకటయ్య, వడ్డే విరయ్య,నరేందర్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచారికి బిజెపి రాష్ట్ర పగ్గాలు అప్పగించాలి



## బీజేవైఎం కల్వకుర్తి మండల కన్వీనర్..కొప్పుల శివ శంకర్

కల్వకుర్తి డిసెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:- జాతీయతను ఆచరణలో చూపుతూ ఆచారి బిజెపి సిద్ధాంతాలను తెలంగాణ సమాజానికి పరిచయం చేసిన వ్యక్తి. ఆయన బిజెపి ఆశయాల స్ఫూర్తిగా నిలిచారు.పార్టీ కోసం తన జీవితాన్ని అర్పించి నీస్వార్థంగా పనిచేసిన నాయకుడు.

### రైతుల హక్కుల కోసం పోరాటాలు

పాదయాత్ర చేస్తూ ఆమరణ దీక్షలు చేస్తూ రైతుల జీవనోపాధిని కాపాడారు. పల్లెలకు విద్యుత్తు అందించిన నాయకుడు, నక్సలైట్ల దాడులకు సైతం చెల్లించని ధైర్యవంతుడున్ని, ఎన్ని అడ్డంకులు ఎదురొచ్చినా పార్టీని వీడని నాయకుడు,అనేక రాజకీయ ప్రలోభాలు వచ్చిన ఆచారి తన నమ్మకాన్ని బిజెపి పట్ల ఉంచారు. ఇతర పార్టీల నుంచి ఎన్నో ఆఫర్లు వచ్చినా తన సిద్ధాంతాలకు కట్టుబడి నమ్మకంగా ఉంటూ పార్టీ కోసం కష్టపడి పని చేశారు.తెలంగాణ రాష్ట్రానికి నూతన అధ్యక్షుడిగా ఆచారిన్ని నియమించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు శివ శంకర్ కోరుకుంటున్నారు.

40 సంవత్సరాలుగా పార్టీ కోసం తన జీవితాన్ని అర్పించిన ఆచారికి గౌరవం ఇచ్చే రాష్ట్ర అధ్యక్ష పదవిని కట్టబెట్టాలి. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడంలో ఆయనకు అపారమైన సామర్థ్యం ఉందని అన్నారు.

### తెలంగాణలో బలమైన నాయకత్వం

ఆచారి త్యాగాలు ప్రజలపై ఉన్న ప్రభావం మరియు పార్టీ పట్ల అంకిత భావం బీజేపీ కి పెద్ద బలం రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన నియామక బిసి వర్గాలకు గౌరవాన్ని తీసుకురావడంతో పాటు బిసి శ్రేణులల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది.బిజెపి విజయం దశగా ఆచారి నాయకత్వంలో బిజెపి తెలంగాణలో మరింత బలపడుతుంది. ప్రజల సమస్యల పరిష్కారంలో తన ప్రతిభను నిరూపించిన ఆచారి బిజెపిని తెలంగాణలో గెలుపు దిశగా నడిపించే నాయకుగా నిలుస్తాడు. తెలంగాణలో బిజెపికి మార్గదర్శకంగా నీ స్వార్థ నాయకత్వానికి ప్రతీకగా ఆచారిని రాష్ట్ర అధ్యక్షుడిగా చూడాలని కార్యకర్తకు కూడా కోరుకుంటున్నారు. చూడాలి పార్టీ అధిష్టానం ఇప్పటికైనా ఆచారి కి సముచిత స్థానం కల్పించి గౌరవిస్తుందో లేదో..



## రంగారెడ్డి జిల్లా వెలమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

ఎల్బీనగర్ 23, డిసెంబర్ : రంగారెడ్డి జిల్లా వెలమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం తన నివాసంలో వెలమ సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెలమల సంక్షేమం కోసం తమ వంతు సహకారం అందిస్తానని, ఆర్థికంగా వెనుకబడి ఉన్న వెలమ కులస్తుల అభివృద్ధి కోసం తోడ్పాటు అందించాలని, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని కవిత సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వెలమ సంఘం ప్రతినిధులు, పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## స్నేహితుని పుట్టినరోజు సందర్బంగా పండ్లు పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 23 : ఇటీవల ప్రమాద వశాత్తు గోదావరిలో మునిగి మరణించిన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్యకు చెందిన పాకాల శ్రీవర్ధన్ (17) అదివారం పుట్టిన రోజు సందర్బంగా ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆయన స్నేహితులు, రైడర్స్ యూత్ సభ్యులు అయోధ్య గ్రామ పాఠశాలలో సోమవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటి చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## భారతదేశ ఆర్థిక విప్లవ నాయకుడు పీ.వీ నరసింహారావు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించిన ఎండి రహీమ్ షరీఫ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్) : మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20 వ. వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన ఘాట్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు ఎం.డి రహీం షరీఫ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధా పి వీ నరసింహారావు 17 భాషల్లో అనర్గళంగా మాట్లాడగలిగే బహుభాషా కోవిందుడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ సంస్కరణలు ఎలా చేయాలో దేశానికే మార్గం చూపిన ఆదర్శ నాయకుడు టీవీ అని అన్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రి, భారత ప్రధానిగా తను చేసిన సేవలను తెలంగాణ ప్రజలకు గర్వకారణం అని అన్నారు ఎండి రహీం షరీఫ్





## నడిరోడ్డును ఆక్రమించి నిర్మాణాలు

### రోడ్డుపై ట్రాఫిక్ జామ్
### వాహనదారులు, ప్రజల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

మిర్యాలగూడ డిసెంబర్ 21:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణ నడిబొడ్డున రోడ్డు ఆక్రమించి అరుగులా నిర్మాణం చేసిన మున్సిపల్ అధికారులు గాని ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడానికి కరువయ్యారు. పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుండి శివాలయంకు వెళ్ళే రోడ్డులో ప్రారంభంలో ఉన్న రాఘవ థియేటర్ శ్రీలత లాడ్జి మధ్య రోడ్డుపై శ్రీలత లాడ్జి యజమాని దక్షిణం వైపునా గోడ వెంట రోడ్డుపై సుమారు 2అడుగుల మేర ముందుకు వచ్చి చిన్న అరుగు నిర్మించారు. ఆ రోడ్డు శ్రీలత లాడ్జి వద్ద 33 అడుగులుంటే కొద్ది దూరం వెళ్ళాక ఒక చోట 40, మరో 50 అడుగుల వెడల్పు ఉంది. ఈ రోడ్డుపై వ్యాపార సంస్థలు, చర్చి, దేవాలయాలు, మసీదులున్నాయి. భారీ ట్రాఫిక్ ఉండే రోడ్డు ఇప్పటికే ఇరుకుగా ఉందంటే రోడ్డును ఆక్రమించడం వల్ల మరింత ఇరుకుగా మారింది. రాకపోకలకు మరింత ఇబ్బందికరంగా మారిందని ప్రజలు అంటున్నారు. వెంటనే రోడ్డు ఆక్రమణలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఏటకెలకు స్పందించిన మున్సిపల్ అధికారులు రోడ్డుపై నిర్మించిన నిర్మాణాలను తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ ఎండి యూనస్ తెలియజేశారు.